


VARTHAA SAKSHAMU
RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 101 గురువారం 10 సెప్టెంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

## ప్రసంగం మధ్యలో ఫిలిప్పీన్స్ మంత్రికి చైనా స్లిప్.. తర్వాత షాకింగ్ ఘటన!

- సియోల్ డిఫెన్స్ డైలాగ్‌లో చైనా తీరు పై టియోడోరో మండిపాటు
- ప్రసంగం మధ్యలో ఆయనకు నోట్ రూపంలో అందిన చైనా వైఖరి
- నోట్ ఇవ్వడాన్ని టియోడోరో బెదిరింపులు, దౌర్జన్యంగా అభివర్ణన



2

## బంగ్లాదేశ్‌లో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు హిందువులు హత్య

బంగ్లాదేశ్‌లో మైనారిటీల పై దాడులు ఆందోళనకరంగా మారుతున్న వేళ వేర్వేరు ఘటనల్లో ఇద్దరు హిందువులు దారుణ హత్యకు గురయ్యారు. మృతుల్లో ఓ మహిళ కూడా ఉంది. తాజా ఘటనలతో హిందూ మైనారిటీల భద్రతపై మరోసారి ఆందోళన లు వ్యక్తమవుతున్నాయి. నౌగావ్ జిల్లా మహాదేవ్‌పూర్‌లో 45 ఏళ్ల హిందూ స్వర్ణకారుడు



2

## నన్ను జైల్లో పెట్టగలిగారు కానీ, నా స్థైర్యాన్ని దెబ్బతీయలేకపోయారు



- మూడేళ్ల క్రితం తన అరెస్టును గుర్తు చేసుకున్న సీఎం చంద్రబాబు
- ప్రజల మద్దతుతో 2024 ఎన్నికల్లో నిజం గెలిచిందన్న టీడీపీ అధినేత
- రాష్ట్రవ్యాప్తంగా 'నిజం గెలిచింది' పేరుతో కార్యక్రమాల నిర్వహణ
- తెలుగు జాతిని నంబర్ 1 చేయడమే తన లక్ష్యమని పునరుద్ఘాటన

2

# ఫాంహౌస్‌లో కుట్ర పై సమగ్ర విచారణ

బీఆర్ఎస్ పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫాంహౌస్‌లో కుట్రకు ప్రణాళికలు రూపొందించారని ఆరోపించారు. సభను అడ్డుకోవాలని బీఆర్ఎస్ సభ్యులు కుట్ర చేశారని ధ్వజమెత్తారు. బుధవారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి పలు అంశాలపై మాట్లాడారు. మూడు రోజుల ఘటనలకు ఫాంహౌస్ సాక్షిగా కుట్ర జరిగిందని ఆరోపించారు. అసెంబ్లీ ఘనటల పై విచారణకు ఆదేశించామని అన్నారు. దళితులను ఉద్దేశపూర్వకం గా అవమానించడం. శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం. విద్వేషాలు, అల్లర్లు రెచ్చగొట్టడం నేరమని హెచ్చరించారు. - మిగతా2లో



## గవర్నర్‌ను కలిసిన కేటీఆర్.. కాంగ్రెస్ సర్కార్ పై ఫిర్యాదుల వెల్లువ



2

- గవర్నర్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ
- 1000 రోజులు గడిచినా కాంగ్రెస్ హామీలు నెరవేర్చలేదని విమర్శ
- తమ ఎమ్మెల్యేలపై పోలీసులు దాడులు చేశారని ఫిర్యాదు
- దాడులకు సంబంధించిన ఆధారాలను గవర్నర్‌కు అందజేత
- రైతు బంధు, నిరుద్యోగ సమస్యల పై ప్రభుత్వ వైఫల్యం పై ఆరోపణ

## 53 రోజులు జైల్లో చంద్రబాబు.. 53 కొవ్వొత్తులు వెలిగించిన నారా లోకేశ్



- చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి మూడేళ్లు పూర్తి
- 'నిజం గెలిచింది' నినాదంతో నిరసన తెలిపిన నారా లోకేశ్
- 53 రోజుల నిర్బంధానికి గుర్తుగా 53 కొవ్వొత్తులు వెలిగింపు
- జగన్ కుట్రపూరితంగా తప్పుడు కేసు పెట్టారని లోకేశ్ ఆరోపణ

2

## యూపీ ఎన్నికల తర్వాత ఫుల్ ఫోకస్ తెలంగాణ పైనే..



తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ఈ విజయాన్ని ఏ శక్తీ ఆపలేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే బీజేపీ అధిష్ఠానం దృష్టి పూర్తిగా తెలంగాణ పైనే ఉంటుందని, రాష్ట్రాన్ని దక్కించుకోవడమే తదుపరి లక్ష్యమని వెల్లడించారు. - మిగతా2లో

## ఆయుష్ విద్యార్థుల స్టైఫండ్‌ను భారీగా పెంచిన తెలంగాణ ప్రభుత్వం

- అల్లోపతి వైద్య విద్యార్థులతో సమానంగా స్టైఫండ్‌ల పెంపు
- గత పదేళ్లలో ఒక్కసారీ పెంచలేదని విద్యార్థుల ఆవేదన
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు
- ఆయుష్ బలోపేతానికి అనేక చర్యలు తీసుకుంటున్నామన్న ప్రభుత్వం

2



## సంక్షేమం గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు.. పెన్షన్ల పై వాస్తవాలు ఇవిగో!

సంక్షేమం గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదని, కూటమి ప్రభుత్వం పై ఆ పార్టీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమలు, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచి మాట నిలబెట్టుకున్నారని స్పష్టం చేశారు. - మిగతా2లో



వార్త
Editor : SAGINALA RAVI KUMAR

# ఫాంహౌస్‌లో కుట్ర పై సమగ్ర విచారణ

ఈ ఘటనలపై సమగ్ర విచారణ చేపట్టాలని నిర్ణయించామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. విచారణ అధికారిగా ఐపీఎస్ విజయ్‌కుమార్‌ను నియమించామని వెల్లడించారు. ఈనెల 6వ తేదీన ఫాంహౌస్‌లో కుట్ర జరిగిందని ఆరోపించారు. 7వ తేదీన స్పీకర్‌పై మాటల దాడి జరిగిందని అన్నారు. 8వ తేదీన శుద్ధి కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ప్రత్యక్షంగా పాల్గొన్న వారితో పాటు.. కుట్ర చేసిన అందరిపైనా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కోర్టు బెయిల్ ఇవ్వొచ్చేమో గానీ.. సమాజం మాత్రం బెయిల్ ఇవ్వదని చెప్పారు. అసెంబ్లీ ఘనటలపై విచారణకు ఆదేశించామని పేర్కొన్నారు.

**కేసీఆర్ కుట్ర పన్నారు..**

ప్రజా సమస్యలపై చర్చ కోసమే తాము అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 22ఏ భూములు సహా అన్ని అంశాలను చర్చించాలనుకున్నామని పేర్కొన్నారు. ఈ అంశాలపై చర్చ జరిగితే వారికి రాజకీయ సమాధి తప్పదని అసెంబ్లీ సమావేశాలపై కుట్ర చేశారని ఆగ్రహించారు. అసెంబ్లీ సమావేశాలకు ముందురోజు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్.. గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఎర్రవల్లి ఫాంహౌస్‌కు పిలిపించుకుని కుట్ర పన్నారని ఆగ్రహించారు. అసెంబ్లీ సమావేశాలు జరగకుండా కేసీఆర్ కుట్ర పన్నారని ఆరోపించారు.

**ఉత్తరాఖండ్ ఘటనే.. తెలంగాణలో జరిగింది..**

'ఉత్తరాఖండ్‌లో గతంలో జరిగిన ఘటనను ఖండిస్తూ రాష్ట్రపతికి మేము ఫిర్యాదు చేశాం. దురదృష్టవశాత్తు అలాంటి ఘటనే మన తెలంగాణలో జరిగింది. కొంతమంది వచ్చి మన అసెంబ్లీ ఎదుట.. బాధ్యతలు నిర్వహిస్తున్న ఉద్యోగులపై దాడి చేశారు. స్పీకర్‌తోపాటు వారి తల్లిని అవమానించారు. బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలను సమాజమంతా ఖండించింది. ఏ ఫాంహౌస్‌లో కుట్రలు చేశారో.. అక్కడే నిరసన తెలపాలని దళితులు నిర్ణయించుకున్నారు. ఫామ్‌హౌస్‌లో పన్నిన కుట్రలకు వ్యతిరేకంగానే.. అక్కడ నిరసన తెలపడానికి వారు వెళ్లారు.. దాడుల కోసం కాదు. ప్రజాస్వామిక పద్ధతిలో డప్పు కొట్టి దండోరా వేయడం ద్వారా.. తమ మనసులోని భావాలను దళితులు వ్యక్తీకరించారు' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**కాంగ్రెస్ అంటే ప్రజలకు ఓ నమ్మకం..**

'కాంగ్రెస్ అంటే ప్రజలకు ఓ నమ్మకం, విశ్వాసం. గొప్ప లక్ష్యంతో కాంగ్రెస్ ఆవిర్భవించింది. దేశం కోసం ఈ పార్టీ ఎన్నో త్యాగాలు చేసింది. అణచివేత, వివక్షకు లోనైన జాతుల అభివృద్ధి కోసం.. రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ సంక్షోభాలు ఎదుర్కొన్నప్పుడు.. మన దేశాన్ని నిలబెట్టింది కాంగ్రెస్ మాత్రమే. బ్రిటిష్ వారి దోపిడీ, దుర్మార్గాలపై పోరాడింది ఈ పార్టీనే. మన రాజ్యాంగం భారత్‌ను ప్రపంచ దేశాల ఎదుట.. గర్వంగా నిలబడేలా చేసింది' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# నన్ను జైల్లో పెట్టగలిగారు కానీ, నా స్థైర్యాన్ని దెబ్బతీయలేకపోయారు

"ప్రజల కోసం నిలబడితే ప్రజలు మన వెంట నిలబడతారు, నిజం కోసం నిలబడితే నిజమే మనల్ని నిలబెడుతుంది. ఇదే నా నమ్మకం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత చంద్రబాబు అన్నారు. మూడేళ్ల క్రితం స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తనను అరెస్టు చేసిన ఘటనను గుర్తు చేసుకుంటూ ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆనాటి పరిణామం తనలో విశ్వాసాన్ని మరింత పెంచిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏ తప్పు చేయని తనను కుట్రపూరితంగా అరెస్టు చేసి, 53 రోజుల పాటు జైల్లో నిర్బంధించారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. "నన్ను జైల్లో పెట్టగలిగారు కానీ, నా స్థైర్యాన్ని దెబ్బతీయలేకపోయారు. వారి రాక్షస చర్యకు నేను కుంగిపోలేదు, లొంగిపోలేదు. దీనికి కారణం నాకు లభించిన ప్రజా మద్దతు" అని ఆయన తెలిపారు. ఆ క్లిష్ట పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం కోసం నిలబడిన తెలుగు ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు చూపిన సంఘీభావం తన జీవితంలో మరువలేనిదని అన్నారు. తనను నిర్బంధించినా, దేశ విదేశాల్లో తన కోసం ప్రజలు ఎత్తిన గొంతును నొక్కలేకపోయారని చంద్రబాబు పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా తమ మద్దతును మరింత బలంగా చాటారని చంద్రబాబు అన్నారు. కక్షసాధింపు రాజకీయాలను ఓడించి, నిజాన్ని గెలిపించి రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతను తనకు అప్పగించారని తెలిపారు. ఆనాటి పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా 'నిజం గెలిచింది' పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజల కోసం మరింత కష్టపడాలనే సంకల్పాన్ని బలపరిచిందని వివరించారు. ఈ సందర్భంగా తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలందరి సహకారంతో తెలుగు జాతిని నంబర్ 1 చేయాలనే తన కలను నిజం చేసి తీరుతానని చంద్రబాబు మాట ఇచ్చారు.

# సంక్షేమం గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు.. పెన్షన్ల పై వాస్తవాలు ఇవిగో!

ప్రభుత్వం 6 లక్షల పెన్షన్లను తొలగించిందంటూ మాజీ మంత్రి బూడి ముత్యాల నాయుడు చేస్తున్న ఆరోపణలను కొండపల్లి శ్రీనివాస్ తీవ్రంగా తప్పుబట్టారు. ఇది పూర్తిగా అవాస్తవమని, బాధ్యతగల పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి అసత్యాలు మాట్లాడటం శోచనీయమని అన్నారు. ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్రంలో 65 లక్షల పెన్షన్లు ఉండగా, ప్రస్తుతం 62.10 లక్షల మందికి అందుతున్నాయని తెలిపారు. సుమారు 4.5 లక్షల మంది లబ్ధిదారులు సహజంగా మరణించడం వల్లే ఈ సంఖ్య తగ్గిందని, ప్రభుత్వం తొలగించినవి కేవలం 3,000 మాత్రమేనని, అవి కూడా నిర్దిష్ట ఫిర్యాదుల ఆధారంగా విచారణ జరిపిన తర్వాతేనని స్పష్టం చేశారు. అంతేకాకుండా, ఈ 26 నెలల్లోనే కొత్తగా 2.60 లక్షల మందికి స్పౌస్ పెన్షన్లు మంజూరు చేశామని, గత ప్రభుత్వంలో భర్త చనిపోయినా పెన్షన్ అందని లక్ష మంది అర్హులైన మహిళలకు తమ ప్రభుత్వమే న్యాయం చేసిందని తెలిపారు.

**సంక్షేమంలో విప్లవాత్మక మార్పులు**

సీఎం చంద్రబాబు పెన్షన్ల వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని మంత్రి కొనియాడారు. గతంలో వరుసగా మూడు నెలలు పెన్షన్ తీసుకోకపోతే కార్డు రద్దు చేసేవారని, ఇప్పుడు మూడు నెలల పెన్షన్‌ను ఒకేసారి తీసుకునే సౌలభ్యం కల్పించామన్నారు. పెన్షనర్ చనిపోతే వెంటనే వారి జీవిత భాగస్వామికి పెన్షన్ అందేలా 'స్పౌస్ పెన్షన్' విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.6,000కు, డయాలసిస్ బాధితులకు రూ.5,000 నుంచి రూ.10,000కు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.5,000 నుంచి రూ.15,000కు పెంచి ఆదుకుంటున్నామన్నారు.

# యూపీ ఎన్నికల తర్వాత ఫుల్ ఫోకస్ తెలంగాణ పైనే..

భద్రాచలంలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తలు, నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఒక కాంగ్రెస్ మంత్రి ఢిల్లీకి అక్రమ మార్గాల్లో మూటలు పంపుతున్నారని, గతంలో కేసీఆర్ పాలనలోనూ అదే మంత్రి బీజేపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి తీవ్రంగా వేధించారని బండి సంజయ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఇస్తున్న ఉచిత సన్న బియ్యం, ఇళ్ల పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తమ సొంత పథకాలుగా ప్రచారం చేసుకుంటూ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. గతంలో రజాకార్ల పాలనను తలపించిన కేసీఆర్ సర్కార్ మెడలు వంచింది బీజేపీయేనని గుర్తుచేశారు. "నాపై 109 అక్రమ కేసులు నమోదు చేసినా నేనెప్పుడూ వెనకడుగు వేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలి. పోలీసు కేసులకు అస్సలు భయపడాల్సిన అవసరం లేదు" అని భరోసా ఇచ్చారు. దేశాన్ని సుదీర్ఘకాలం ఏలిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం కేవలం నాలుగు రాష్ట్రాలకే పరిమితమైందని, తెలంగాణలో కూడా ఆ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

## ఆయుష్ విద్యార్థుల స్టైఫండ్‌ను భారీగా పెంచిన తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణలో ఆయుష్ వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. వారి స్టైఫండ్‌లను భారీగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఆయుర్వేద, హోమియోపతి, యునాని, నాచురోపతి విభాగాల్లోని హౌస్ సర్జన్లు, పీజీ విద్యార్థుల స్టైఫండ్‌లను అల్లోపతి వైద్య విద్యార్థులతో సమాన స్థాయికి పెంచుతూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో హౌస్ సర్జన్ల నెలవారీ స్టైఫండ్ రూ. 13,754 నుంచి రూ. 29,792కు పెరిగింది. అదేవిధంగా, పీజీ విద్యార్థుల స్టైఫండ్ రూ. 34,385 నుంచి ఏకంగా రూ. 74,482కు పెరిగింది. తమ చిరకాల డిమాండ్‌ను నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలిపేందుకు ఆయుష్ విద్యార్థులు, వైద్యులు బుధవారం సచివాలయంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గత పదేళ్లలో గత ప్రభుత్వం తమ స్టైఫండ్‌లను ఒక్కసారి కూడా పెంచలేదని, దీనివల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఈ సందర్భంగా విద్యార్థులు మంత్రి దృష్టికి తెచ్చారు. తమ సమస్యను అర్థం చేసుకుని, అల్లోపతి విద్యార్థులతో సమానంగా స్టైఫండ్ పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆరోగ్య మంత్రికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మంచి వైద్యులుగా రాణించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. గత రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో ఆయుష్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని వివరించారు.

## 53 రోజులు జైల్లో చంద్రబాబు.. 53 కొవ్వొత్తులు వెలిగించిన నారా లోకేశ్

తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి సరిగ్గా మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ నిరసన తెలిపారు. 'నిజం గెలిచింది' అనే నినాదంతో ఉండవల్లిలోని తన నివాసంలో 53 కొవ్వొత్తులు వెలిగించి, నాటి ఘటనను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ స్పందిస్తూ.. మూడేళ్ల క్రితం ఇదే రోజున నాటి ముఖ్యమంత్రి జగన్ రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా తప్పుడు కేసు బనాయించి చంద్రబాబును అర్ధరాత్రి అరెస్టు చేయించారని ఆరోపించారు. ఆ కేసులో చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైలులో నిర్బంధించారని ఆయన పేర్కొన్నారు. ఆ చీకటి రోజులకు గుర్తుగా, నాటి నిర్బంధాన్ని నిరసిస్తూ 53 కొవ్వొత్తులు వెలిగించినట్లు లోకేశ్ వివరించారు. నాటి సంఘటన ప్రజాస్వామ్యానికే చీకటి రోజు అని, అయితే చివరికి నిజమే గెలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రజల ఆశీర్వాదంతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రావడమే దీనికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు.

## బంగ్లాదేశ్‌లో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు హిందువులు హత్య

నౌగావ్ జిల్లా మహాదేవ్‌పూర్‌లో 45 ఏళ్ల హిందూ స్వర్ణకారుడు అలీఫ్ చంద్ర దత్తా హత్యకు గురయ్యాడు. సోమవారం రాత్రి 8.30 గంటలకు మహాదేవ్‌పూర్ బజార్‌లోని తన నగల దుకాణం నుంచి ఇంటికి బయలుదేరాడు. రాత్రి 9 గంటల సమయంలో దులాల్‌పారా ప్రాంతంలోకి రాగానే కొందరు దుండగులు అతడిని అడ్డుకున్నారు. పదునైన ఆయుధంతో దాడి చేశారు. అనంతరం అతడి వద్ద ఉన్న బంగారం, 7 లక్షల బంగ్లాదేశీ టాకాలను దోచుకుని పారిపోయారు. తీవ్రంగా గాయపడిన దత్తాను కుటుంబ సభ్యులు, స్థానికులు రాజ్‌షాహీ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ దత్తా మృతి చెందారు. ఇది కేవలం దోపిడీ ఘటననా? మరేదైనా కక్ష ఉందా? అన్నది ఇంకా తేలలేదని మహాదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ ఓసీ ఒమర్ ఫరూక్ తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోందన్నారు.కాక్స్‌బజార్ జిల్లా మహేశ్‌ఖాలీ ఉపజిల్లాలో 45 ఏళ్ల హిందూ మహిళ రాణి సుశీల్ హత్యకు గురైంది. సోమవారం రాత్రి 7.30 గంటల సమయంలో హోనాక్ యూనియన్‌లోని తన ఇంట్లో ఆమె వంట చేస్తోంది. దొంగతనం కోసం ఓ గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడేందుకు ప్రయత్నించాడు. అతడిని గమనించిన రాణి కేకలు వేయడంతో ఆమె ముఖాన్ని పట్టుకుని పలుమార్లు కత్తితో పొడిచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను చకారియా ఆసుపత్రికి తరలించారు. కొద్దిసేపటి తర్వాత మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ ఘటనలకు కొన్ని రోజుల ముందే రంగ్‌పూర్‌లో రిటైర్డ్ హిందూ ఉపాధ్యాయుడు గణపతి చక్రవర్తి, ఆయన కుటుంబంలోని మరో ముగ్గురు హత్యకు గురయ్యారు. బంగ్లాదేశ్ లో హిందువులతో పాటు ఇతర మైనారిటీల పై దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో తాజా హత్యలు మరింత కలకలం రేపుతున్నాయి.

## ప్రసంగం మధ్యలో ఫిలిప్పీన్స్ మంత్రికి చైనా స్లిప్.. తర్వాత షాకింగ్ ఘటన!

అంతర్జాతీయ వేదికపై చైనా తీరు పై ఫిలిప్పీన్స్ రక్షణ మంత్రి గిల్బర్టో సి. టియోడోరో తీవ్రంగా మండిపడ్డారు. దక్షిణ చైనా సముద్రంపై బీజింగ్ వైఖరిని వివరిస్తూ ఓ వ్యక్తి తనకు నోట్ అందించడాన్ని ఆయన బహిరంగంగానే ప్రశ్నించారు. ఇది బెదిరింపు,దౌర్జన్యం, దాడి చేయడంతో సమానమని వ్యాఖ్యానించారు. దక్షిణ కొరియాలో జరుగుతున్న సియోల్ డిఫెన్స్ డైలాగ్ 2026లో టియోడోరో ప్రసంగిస్తున్నారు. ఆ సమయంలో తెల్ల కోటు ధరించిన ఓ వ్యక్తి ఆయన వద్దకు వచ్చి టేబుల్‌పై ఓ కాగితం పెట్టాడు. అది చైనా తరఫున వచ్చిన నోట్ అని భావించిన టియోడోరో.. సభను ఉద్దేశించి "దీన్ని చదవాలా?" అని అడిగారు. ఆ నోట్‌లో దక్షిణ చైనా సముద్రంపై చైనా అధికారిక వైఖరిని పేర్కొన్నారు. 2016లో ఫిలిప్పీన్స్‌కు అనుకూలంగా వచ్చిన అంతర్జాతీయ మధ్యవర్తిత్వ తీర్పును చైనా అంగీకరించదని అందులో స్పష్టం చేశారు. ఆ తీర్పు అంతర్జాతీయ చట్టానికి విరుద్ధమని, చెల్లుబాటు కాదని చైనా పేర్కొంటున్నట్లు టియోడోరో చదివి వినిపించారు. అనంతరం ఆయన చైనా తీరును తీవ్రంగా తప్పుబట్టారు. తాను ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తున్న సమయంలో ఇలాంటి నోట్ ఇవ్వడం సరైనదేనా? అని ప్రశ్నించారు. అంతర్జాతీయ వేదికపై నిర్వాహక దేశమైన దక్షిణ కొరియాను, అక్కడి ప్రేక్షకులను గౌరవించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. "ఇది బెదిరింపు, దౌర్జన్యం, దాడి కిందకే వస్తుంది. చైనా కనీస మర్యాద, ప్రవర్తన నేర్చుకోవాలి" అని టియోడోరో ఘాటు వ్యాఖ్యలు చేశారు. నోట్ అందించిన వ్యక్తిని ఉద్దేశించి.. ఈ కాగితాన్ని చైనా ఎంత నిరాశలో ఉందో గుర్తు చేసే జ్ఞాపకంగా ఉంచుకుంటానని చెప్పారు. దక్షిణ చైనా సముద్రంలో ఫిలిప్పీన్స్ ప్రతిరోజూ చైనా నుంచి సవాళ్లు ఎదుర్కొంటోందని టియోడోరో తెలిపారు. తమ ప్రత్యేక ఎకానమిక్ జోన్‌లోకి చైనా అక్రమంగా చొరబడేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ ఒత్తిళ్లను ఎదుర్కొనేందుకు ఫిలిప్పీన్స్ భద్రతా భాగస్వామ్యాలను బలోపేతం చేసుకుంటోందన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఫిలిప్పీన్స్ రక్షణ శాఖ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. దక్షిణ చైనా సముద్రం విషయంలో చైనా, ఫిలిప్పీన్స్ మధ్య చాలాకాలంగా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

## గవర్నర్‌ను కలిసిన కేటీఆర్.. కాంగ్రెస్ సర్కార్ పై ఫిర్యాదుల వెల్లువ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని పార్టీ ఎమ్మెల్యేల బృందం బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరిస్తోందని ఈ సందర్భంగా వారు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. తమ పార్టీ ఎమ్మెల్యేలపై పోలీసులు దాడులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, అందుకు సంబంధించిన ఆధారాలను గవర్నర్‌కు సమర్పించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల పాలనకు నిరసనగా నల్ల చొక్కాలు ధరించి అసెంబ్లీకి వెళ్లిన తమ ఎమ్మెల్యేలపై పోలీసులు దౌర్జన్యం చేశారని ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డిని అవమానించారని, ఈ దాడులపై కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని పేర్కొన్నారు. దీనికి విరుద్ధంగా తమ పార్టీ నేతలపైనే అక్రమంగా కేసులు బనాయించారని ఆయన మండిపడ్డారు. వంద రోజుల్లోనే హామీలన్నీ అమలు చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, 1,000 రోజులు గడిచినా 420కి పైగా వాగ్దానాలను గాలికొదిలేసిందని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు కింద రూ.73,000 కోట్లు అందిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం యూరియాను కూడా సరఫరా చేయలేని దుస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. రైతు బీమాను నీరుగార్చి, నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న ఈ పరిణామాల పై తక్షణమే జోక్యం చేసుకోవాలని గవర్నర్‌ను కోరినట్లు కేటీఆర్ వివరించారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# సంపాదకీయం

## బ్రిక్స్‌లో 'విశ్వగురు' ఏమి సాధిస్తుంది?



నేనూ అమెరికాలో దక్షిణాదికి చెందినవాడినే, మీరూ ఇండియాలో దక్షిణాదికి చెందినవారే' అని 1994లో అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ అప్పటి భారత ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు స్వయంగా ఫోన్ చేసి చెప్పారు. దేశంలో ఉధృత ఆర్థిక సంస్కరణలను ప్రారంభించి అమెరికన్ కార్పొరేట్ శక్తుల దృష్టి భారత్ పైకి మళ్లించేలా చేసిన తర్వాత జరిగిన సంభాషణ ఇది. ఆ తర్వాత నరసింహారావు స్వయంగా అమెరికా వెళ్లి క్లింటన్‌తో విస్తృత చర్చలు జరిపారు. భారత్‌ను అమెరికా దేనిగురించైనా ఒత్తిడి చేసిందా అన్న అర్థంలో విలేఖరులు ' అని పీవీని అడిగారు. అప్పుడు ఆయన తన చేయిని చూపించి 'చెక్కుచెదరకుండా ఉన్నది. మీ అధ్యక్షుడు కనీసం తాకను కూడా లేదు..' అని జవాబిచ్చారు. 'మీరు ఆ మాట అన్నందుకు మీకు ఎంతో కృతజ్ఞుడిని ప్రధాని గారూ' అని క్లింటన్ వెంటనే వ్యాఖ్యానించారు. భారత్--అమెరికా మైత్రిలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించిన పీవీ, ఆ అగ్రరాజ్యంతో సంబంధాలను పెట్టుబడులు, టెక్నాలజీకే పరిమితం చేస్తూనే రష్యా, చైనా, ఇరాన్, అరబ్ దేశాలతో సంబంధాలను పటిష్ఠం చేశారు. వ్యూహాత్మక స్వతంత్రత, బహుళ దిశలతో కూడిన దౌత్యనీతిని అవలంబించిన పీవీ భారత క్షిపణి కార్యక్రమానికి, అణ్వస్త్ర పరీక్షలకు రంగం సిద్ధం చేస్తూనే వచ్చారు. ఆయన తర్వాత ప్రధానమంత్రి అయిన వాజపేయి... అమెరికా ఆంక్షలకు వెరవకుండా అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించారు. చివరకు అమెరికాయే భారత్‌కు మళ్లీ స్నేహహస్తం చాచే పరిస్థితులు కల్పించారు. క్లింటన్ భారత్‌లో పర్యటించారు. అమెరికా అధ్యక్షుడు ఒకరు 22 సంవత్సరాల తర్వాత భారత్‌లో పర్యటించడం అదే మొదటిసారి.ఈ పరిణామాలు ఏమి నిరూపించాయి? ప్రపంచ రాజకీయాల్లో భారత్‌ను ఎవరూ శాసించలేరని, ఎవరైనా శాసించే పరిస్థితులు వస్తే భారత్ తన మార్గం తాను అవలంబిస్తుందని స్పష్టం చేస్తున్నాయి. 'భారతదేశానికి సహజసిద్ధంగా అంతర్జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించగలిగే శక్తి ఉన్నది. ఇండియా చరిత్ర, నాగరికత, భౌగోళిక పరిస్థితులే అందుకు కారణం' అని మన తొలి ప్రధాని పండిట్ నెహ్రూ 1949లోనే ప్రకటించారు. అయితే ఇవాళ అంతర్జాతీయ దౌత్యంలో ఒక పరిణామాత్మక సంక్షోభాన్ని మనం ఎదుర్కొంటున్నాం. అమెరికా, సోవియట్ ప్రచ్ఛన్న యుద్ధకాలంలో కూడా భారతదేశం అలీనోద్యమాన్ని ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా వ్యవస్థీకృతం చేసింది. ఆ తర్వాత అనేక కీలక అంతర్జాతీయ వ్యవస్థల రూపకల్పనలో ప్రముఖ స్థానం పోషించింది. 2009లో ప్రధాని మన్మోహన్‌సింగ్ హయాంలో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌతాఫ్రికా దేశాలతో బ్రిక్స్ ఆవిర్భావంలోనూ భారత్ కీలకపాత్ర పోషించడం ఆ సముజ్వల చరిత్ర కొనసాగింపే అనడం సత్యదూరం కాదు. 'మనం ఎన్నో రకాల సవాళ్లు ఎదుర్కొంటున్నాం. ఈ పరిస్థితుల్లో కలిసికట్టుగా కార్యాచరణ చేపట్టాల్సిన అర్థవంతమైన అవకాశం మనకు లభించింది' అని మన్మోహన్‌సింగ్ 2013లో దక్షిణాఫ్రికాలోని డర్బన్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రకటించినప్పుడు వినే అవకాశం నాకు లభించింది. అదే ఏడాది బీజింగ్ పొలిమేరల్లో చైనా ప్రభుత్వం తమ కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ పార్టీ స్కూలు సభ్యులకు మన్మోహన్ సింగ్ ద్వారా పాఠాలు చెప్పించిన అపురూప కార్యక్రమంలో కూడా నేను పాల్గొన్నాను. చైనా భావి నాయకులను తయారు చేసే ఆ పాఠశాలలో ఒక విదేశీ ప్రభుత్వాధినేతతో పాఠాలు చెప్పించడం ఒక అరుదైన ఘట్టం.ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ షరతుల నేపథ్యంలో బ్రిక్స్ ఆధ్వర్యంలో 2012లో జరిగిన సదస్సులో న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన కూడా మన్మోహన్ సింగ్‌దే. ఏ షరతులూ లేకుండా న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి భారత్‌లో మెట్రో, ఆర్‌ఆర్‌టీఎస్, గ్రామీణనీటి పారిశుధ్యం వంటి అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు భారీ ఎత్తున నిధులు లభిస్తూనే ఉన్నాయి.

# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం

**విశాఖ సెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం:**

మద్దిలపాలెం కృష్ణా కాలేజ్ రోడ్డులో గల జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కెకె రాజు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది, శాసన మండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, పార్లమెంట్ సమన్వయకర్త బొత్స ఝాన్సీ లక్ష్మి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు,అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, అలాగే " వెన్ను పోటు పార్టీ – వెన్ను పోటు పాలన " కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని బొత్స కార్యకర్తలు కు పిలుపు నిచ్చారు, సమావేశంలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారని తెలిపారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఏకగ్రీవాలకు వెళ్లకూడదని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జగన్ సూచించారని తెలిపారు ,రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజా సమస్యలపై వైఎస్సార్‌సీపీ నిరంతరం పోరాడుతూ ప్రజలకు అండగా నిలవాలని పార్టీ శ్రేణులకు సూచించారు, రాబోయే రోజుల్లో వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు, వైఎస్సార్‌సీపీకి చెందిన మేయర్‌ను దౌర్జన్యంగా పదవి నుంచి దించేశారని బొత్స ఆరోపించారు,విశాఖ నగరంలో సగం ప్రాంతం తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారంపై మంత్రులు, ఎమ్మెల్యేలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు, కూటమి ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారం కంటే దోపిడీపైనే దృష్టి పెట్టారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కరోజైనా విశాఖ ప్రజల సమస్యలపై దృష్టి సారించారా అని ప్రశ్నించారు, విశాఖ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కొన్ని మీడియా సంస్థలకు కనిపించడం లేదా అని నిలదీశారు, పోలవరం, పోలవరం నీళ్లు విశాఖకు ఎక్కడ ఇచ్చారని బొత్స ప్రశ్నించారు, ఎత్తిపోతల పథకాల ద్వారా నీటిని అందించి దానిని గోదావరి జలాలుగా ప్రచారం చేస్తున్నారా అని విమర్శించారు, గోదావరి జలాలు విశాఖకు అందుతున్నట్లయితే నగరంలో తాగునీటి సమస్య ఎందుకు కొనసాగుతోందని ప్రశ్నించారు,ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులు తమ సమస్యలపై రోడ్లపైకి వస్తున్నారని తెలిపారు,డీఎస్సీ నియామకాలపై తీవ్ర ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు, డీఎస్సీ నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, లక్షలాది రూపాయలకు ఉద్యోగాలు విక్రయించారనే ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు,డీఎస్సీ అంశంపై మాట్లాడితే అరెస్టు చేస్తారా? ఎవరిని అరెస్టు చేస్తారో చేసుకోవాలని బొత్స సత్యనారాయణ సవాల్ చేశారు, టెట్‌లో అర్హత సాధించకపోయినా టీచర్ ఉద్యోగాలు ఇచ్చారనే ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ నియామకాలపై ఆరోపణలకు సంబంధించి సీబీఐతో విచారణ జరిపించాలని కోరారు, చంద్రబాబును తాను వెన్నుపోటుదారుడని చెప్పడం లేదని, ఆయన మామ, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్వయంగా చెప్పారని బొత్స వ్యాఖ్యానించారు, చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచారని విమర్శించారు.




**-పార్టీ నిర్మాణాన్ని పటిష్ఠం చేయాలి: కెకె రాజు**

జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్తకు సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి నమోదు చేయాలని సూచించారు. ఫోటో, ఓటర్ కార్డు తదితర వివరాలతో పారదర్శకమైన పార్టీ డేటాను రూపొందించాలన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ బాధ్యతలు, కార్యక్రమాలను స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. సంస్థాగత నిర్మాణం బలంగా ఉంటేనే రాజకీయ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోగలమన్నారు. ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంతో పాటు, వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఐదేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని, విశాఖ పట్నం మహానగర పాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని కెకె రాజు అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండేలా సంస్థాగత నిర్మాణాన్ని పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. వార్డుల పునర్విభజనలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత విశాఖ నగర వార్డుల పునర్విభజనలో ప్రజాభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కెకె రాజు డిమాండ్ చేశారు. జనాభా, భౌగోళిక పరిస్థితులు, స్థానిక అవసరాలను పరిగణనలోకి తీసుకుని వార్డుల పునర్విభజన చేపట్టాలని అన్నారు. వార్డుల సరిహద్దుల నిర్ణయంలో అధికారులు పారదర్శకత పాటించాలని, ప్రజలకు అన్యాయం జరిగితే వైఎస్సార్‌సీపీ తరపున ప్రశ్నించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా ఇప్పటి నుంచే ప్రజలతో మమేకం కావాలని, ప్రతి వార్డులో ప్రజా సమస్యలను గుర్తించి వాటిపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త తన బాధ్యతను గుర్తించి క్షేత్రస్థాయిలో పనిచేయాలని అన్నారు. సమావేశంలో పార్టీ అంశాలపై చర్చ జరుగుతున్న సమయంలో ప్రతి ఒక్కరూ మొబైల్ ఫోన్లను పక్కన పెట్టి పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని కెకె రాజు కోరారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికలకు సైనికుల్లా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమా లో పి.ఎ. సి.తిప్పల నాగి రెడ్డి , నియోజకవర్గం సమన్వయ కర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు , శాసన మండలి సభ్యులు కుంభ రవి బాబు , మాజీ మంత్రి పసుపులేటి బాల రాజు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ కుమార్, చింతలపూడి వెంకట రామయ్య, శోభ హైమవతి, నియోజకవర్గం పరిశీలకులు సిఎంఎ జహీర్ అహ్మద్, వీసం రామ కృష్ణ , పెడాడ రమణి కుమారి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరి బాబు సుంకర , పార్టీ పర్యవేక్షకులు గుడిమెట్ల రవి రెడ్డి, సి.ఇ.సి సభ్యులు కోలా గురువులు , ఎస్.ఇ.సి సభ్యులు కొట్టమూరి సతీష్, బాణాల శ్రీనివాసరావు, రొంగలి జగ్గనాథం, ఐ.హెచ్. ఫారోకి, పీలా వెంకట లక్ష్మి , పోతిన హనుమత రావు , రాష్ట్ర సంయుక్త కార్యదర్శిలు తాడి జగన్నాథ రెడ్డి , జి ఎస్ వి వి కె ఎ ఎన్ రాజు , కోరుకొండ వెంకట రత్న స్వాతి , పీవీఎస్వీ ప్రసాద్ రాజు, రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ, పెర్ల విజయ చందర్, ఎస్.ఎన్.కె. మహంతి, పోతిన శ్రీనివాసరావు, జీలకర్ర నాగేంద్ర, ద్రోణంరాజు శ్రీ వాస్తవ, గండ్రాజు వెంకట రవి రాజు, పివి సురేష్, అంబటి నాగ వినాయక శైలేష్ , మనోజ్ కుమార్ గొడబా, పీలా ప్రేమ కిరణ్ జగదీష్, బోండా ఉమా మహేశ్వర రావు, వూరుకూటి రామ చంద్రరావు (చందు) , బోని అప్పల నాయుడు, సనపల రవీంద్ర భరత్, బోని శివ రామకృష్ణ, బర్కత్ అలీ, కటికల కల్పన, కోడిగుడ్ల పూర్ణిమ , మేడి ఆనందరావు (బాజీ నాయుడు), రాయపురెడ్డి అనిల్ కుమార్, కర్రి రామా రెడ్డి, శ్రీదేవి వర్మ పెన్మేస్త , వాసుపల్లి యల్లాజీ, వంకాయల మారుతీ ప్రసాద్, వడ్డాది దీలిప్ కుమార్, సకలభక్తుల ప్రసాద్ రావు, దేవరకొండ మార్కెండేయులు, నీలి రవి , మాజీ కార్పొరేట్లు అల్లు శంకరరావు, దౌలపల్లి ఏడుకొండల రావు, అక్కరమణి రోహిణి, కటారి అనిల్ కుమార్ రాజు, సాది పద్మారెడ్డి, గుండాపు నాగేశ్వరరావు, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకట రమణ, కరజాడ వెంకట నాగ శశికళ , ఇమ్రాన్ మొహమ్మద్, భూపతిరాజు సుజాత రాష్ట్ర పార్టీ అనుబంద విభాగాల అధ్యక్షులు రాష్ట్ర పార్టీ అనుబంద విభాగాల కార్యనిర్వాహక అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు , మాజీ కార్పొరేటర్లు, జడ్పిటిసిలు, ఎంపిటీసీలు, పార్టీ మరియు అనుబంద విభాగాల జిల్లా, నియోజకవర్గం, మండలం మరియు వార్డులు అధ్యక్షులు, కార్యనిర్వాహక అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు .

# నిందితుడి అరెస్ట్-25 లక్షల సొత్తు స్వాధీనం





**తాడేపల్లి సెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం**

పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్థుడు, నరసాపురానికి చెందిన కొత్తపల్లి నరేష్‌ను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రవి చంద్ర తెలిపారు. జైలు నుంచి విడుదలైన వారం రోజుల వ్యవధిలోనే తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డు కాలనీతో పాటు రేలంగి సెంటర్ సమీపంలో చోరీలకు పాల్పడిన నిందితుడు, చోరీ సొత్తును విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా సిబ్బంది పట్టుకున్నారని చెప్పారు. నిందితుడి వద్ద నుంచి 22 లక్షల విలువైన 150 గ్రాముల బంగారం, 3 లక్షల విలువైన 1 కేజీకి పైగా వెండితో పాటు ఒక స్కూటర్ ను స్వాధీనం చేసుకున్నామన్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాల మేరకు కేసును త్వరగా ఛేదించిన సీఐ ఆదిప్రసాద్, ఎస్సైలు, కానిస్టేబుళ్ల బృందాన్ని అభినందించారు.

**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

ఇళ్లు వదిలి బయట ఊళ్లకు వెళ్లేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దొంగతనాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఎస్పీ రవి చంద్ర కోరారు. ఊళ్లకు వెళ్లేటప్పుడు కాంపౌండ్ వాల్ లేదా ప్రధాన గేట్లకు బయట కనిపించేలా పెద్ద పెద్ద తాళాలు వేయడం దొంగలను నేరుగా ఆహ్వానించడమే అవుతుందని హెచ్చరించారు. తాళాలు కనిపించకుండా కవర్ చేయడం లేదా కన్సీల్డ్ లాక్స్ ఉపయోగించడం శ్రేయస్కరమని తెలిపారు. ఇంటి ముందు రోజుల తరబడి దినపత్రికలు, పాల ప్యాకెట్లు పడి ఉండటం, లైట్లు వేయకపోవడం లేదా నిరంతరం వెలుగుతూ ఉండటం ద్వారా దొంగలు ఆ ఇల్లు ఖాళీగా ఉందని సులభంగా పసిగడతారని, పక్కవారితో మాట్లాడి రాత్రి వేళల్లో లైట్ వేయించడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఊళ్లకు వెళ్లేటప్పుడు పోలీస్ స్టేషన్‌లో ముందస్తు సమాచారం ఇస్తే రాత్రి వేళల్లో గస్తీ పెంచి రక్షణ కల్పిస్తామని, భారీగా నగదు, ఆభరణాలను ఇళ్లలో ఉంచకుండా బ్యాంకు లాకర్ల లో భద్రపరుచుకోవాలని సూచించారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు తదితర జిల్లాల్లోని కాలేజీలు, పరిశ్రమలు, వ్యాపార సంస్థలను టార్గెట్ చేస్తూ దొంగతనాలు జరుగుతున్నందున, నిర్వాహకులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు, సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసుకుని అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

# పట్టణంలో నీటి ఎద్దడిని నివారించాలి, చేతిపంపులకు మరమ్మతులు చేయాలి సీపీఎం




**ఆత్మకూరు సెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం**

వేసవి కాలం ముగుస్తున్న వర్షాకాలం కాలమైన వేసవినీ తలపించేలా ఉన్నా మున్సిపాలిటీ వారు వదిలే నీరు రోజు మరిచి రోజు వదులుతున్నారు. ఈ మధ్యకాలంలో రెండు రోజులకు ఒకసారి వదులుతున్నారు. కావున నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకొని నీటి సమస్య లేకుండా చూడాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎ.రణధీర్, అన్నారు. ఈ సందర్భంగా ఏ. రణధీర్ మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో ప్రస్తుతం 32 వార్డులు వార్డులున్నాయని, వీటి పరిధిలో దాదాపు 60 వేల నుంచి 70 వేల వరకు జనాభా ఉంటుందన్నారు. ఈ జనాభాను దృష్టిలో ఉంచుకుని నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. గతంలో ప్రభుత్వాలు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా చాలా వార్డుల్లో ప్రజలు నీటిని కొనుగోలు చేసిన సందర్భాలున్నాయని గుర్తు చేశారు. ఈ వేసవిలో అలాంటి పరిస్థితి తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందన్నారు. చాలా వార్డుల్లో చేతి పంపులు మరమ్మతులకు గురయ్యా యని, వాటికి మరమ్మ తులు చేయించి వాడుక లోకి తీసుకురావాలన్నారు. కుళాయిలు లేని ప్రాంతాల్లోని ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోకుండా ఉండేలా చూడాలని, అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రభుత్వమే నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలో నాన్ అమృత్ (ఏ ఏ ఐ ఐ వి )పథకం దాదాపు 117 కోట్లతో ప్రారంభించి, ఆరు సంవత్సరాలు దాటుతున్న ఆస్కీము నేటి వరకు పూర్తి కాలేదన్నారు. మున్సిపల్ అధికారులు ప్రజల దాహార్తి తీర్చకుండా నిర్లక్ష్యం వహిస్తే సీపీఎం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తా మని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, ఏ. సురేంద్ర, షేక్ ఇస్మాయిల్, జి నాగేశ్వరరావు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చేసి మూడేళ్లు








**-శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు పట్టణంలో టిడిపి శ్రేణులు నిరసన కార్యక్రమం**

**ఆత్మకూరు సెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రజల యువనేత నారా లోకేష్ పిలుపు మేరకు, "నిజం గెలవాలి" అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో బుధవారం టిడిపి మైనార్టీ సీనియర్ నాయకులు పటాన్ నాగూర్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష, మండల సీనియర్ నాయకులు శివ ప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి పార్టీ శ్రేణులు అందరూ పార్టీ కార్యాలయం ముందు53 సంఖ్య ను కొవ్వొత్తులతో అమర్చి వెలిగించి ముఖ్య మంత్రి చంద్రబాబుకు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి అప్పట్లో ఆయనపై పెట్టిన కేసులు పూర్తిగా అసత్యమైనవని, రాజకీయ కక్షసాధింపులో భాగంగానే అరెస్టు చేశారని పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. ప్రజల కోసం నిబద్ధతతో, నిజాయితీగా పని చేసే నాయకుడిని అప్రజాస్వామికంగా అణచివేయాలని చూసినా, అంతిమంగా న్యాయమే గెలిచిందని వారు స్పష్టం చేశారు. కష్టాలను ఎదుర్కొంటూ నిప్పులాంటి రాజకీయం చేసిన చంద్రబాబు, ప్రజాక్షేత్రంలో గెలిచి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ప్రజల విజయం అని నాయకుల, కార్యకర్తలు కొనియాడారు. ఈ కార్యక్ర మంలో పసిఫిల్ మున్నా తెలుగుదేశం పార్టీ నాయకులు మోటార్ షఫీ ఉల్లా , మైనార్టీ సీనియర్ నాయకులు, కరిముల్లా,జంగాల పెద్దన్న, కరివేన శరత్ కుమార్, దినకర్ రావు గ్రామీణ ప్రాంత తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల కనికరం లేని కూటమి సర్కారు






**-నంద్యాల జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించాలి**
**-సహాయక చర్యలు తక్షణమే చేపట్టి,రైతుల మొత్తం రుణాలను రద్దు చేయాలి**
**-ఉచిత పంటల బీమా రైతులందరికీ వర్తింప చేయాలి**
**-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.**

**నంద్యాల సెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం**

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా విస్తృతసమావేశం జిల్లా అధ్యక్షుడు ఏ. రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. నంద్యాల జిల్లా కార్యదర్శి టి. రామచంద్రుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో పరిస్థితులు తీవ్రంగా ఉన్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. జిల్లసాధారణ వర్షపాతం 724.9 మిల్లీమీటర్ల కంటే 53% లోటు వర్షపాతం నమోదు అయినది, ఖరీఫ్ సీజన్లో రెండు 229230 హెక్టార్లలో సాగవ్వాల్సి ఉండగా 130039 హెక్టార్లు మాత్రమే సాగు అయింది. సాగైన పంటలలో సగభాగం పైగానే పూర్తిగా ఎండిపోయినది. 20% మీద బోర్ల వద్ద పంటలు ఉన్నా కూడా చేతికి వస్తాయా లేదా అన్న అనుమానంతో రైతాంగం దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. బోర్లలో భూగర్భ జలం రోజురోజుకు పూర్తిగా తగ్గిపోతుంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఆలస్యం చేయకుండా నంద్యాల జిల్లాను ప్రకటించాలని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి గారు రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం కరువుతో అల్లాడుతుంటే కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణలో కరువు సమస్య గురించి పట్టించు కోవడం లేదు. ఇప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా వేసిన పంటలను ఎండిపో యాయి. ఫలితంగా రైతులు ఒక్కొక్క ఎకరా మీద 20 వేల రూపాయల వరకు పెట్టుబడి డబ్బులు మరియు ముందస్తుగా చెల్లించిన కౌలు డబ్బులు నష్టపోతున్నారు. కరువు ప్రమా ణాలు ప్రకారం రాష్ట్రంలో కరువు పరిస్థితులు స్పష్టంగా కళ్ళముందే కనబడుతుంటే, కేవలం బీమా ప్రీమియం రైతులతో కట్టించండి అని ముఖ్యమంత్రి గారు ఎమ్మెల్యేలకు చెప్పడం తప్ప, కరువు ప్రాంతాల ప్రకటన చేయడం లేదు. కావున రైతుల తరపున నిలబడే ప్రభుత్వంగా నిరూపిం చుకోవాలనే చిత్తశుద్ధి ఉంటే వెంటనే రాష్ట్రం లో కరువు ప్రాంతాలను ప్రకటించాలి, కరువు సహాయక చర్యలు ప్రారంభించాలి, రైతుల అన్ని రకాల రుణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రైతులందరికీ పంటల బీమా గుర్తింపచేసి, బీమా పరిహారం చెల్లించాలని కోరారు. అలాగే మూగజీవాలకు మేత కొరత లేకుండా ప్రభుత్వమే గడ్డి కేంద్రాలను ఏర్పాటు చేసి ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. అలాగే అన్ని గ్రామాల్లోని పేదలకు పని కల్పించాలని, కరువు కూపన్లు పంపిణీ చేసి ఉచితంగా బియ్యం, నిత్యావ సరవస్తువుల ధరలు పంపిణీ చేయాలని కోరారు. వీటి అమలు కోసం సెప్టెంబర్ 10వ తేదీ నుండి 20 తేదీ వరకు అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహి ంచాలని, సెప్టెంబర్ 25 జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి .సుబ్బరాయుడు, వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శులు సురేష్, రామ్మోహన్, వీరన్న తో పాటు జిల్లాలోని అన్ని మండలాల రైతులు పాల్గొన్నారు.

## నంద్యాల నుంచి తిరుపతి, విశాఖపట్నం వైపు వెళ్ళు ప్రయాణికులకు శుభ వార్త

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**నంద్యాల సెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం**

నంద్యాల జిల్లా నుంచి తిరుపతి వైపు వెళ్ళు రైలు ప్రయాణికులకు, విశాఖపట్నం వైపు వెళ్ళే ప్రయాణికులకు దక్షిణ కోస్తా రైల్వే శాఖ శుభవార్త తెలిపినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం తెలిపారు. ఇక నుండి ప్రతి గురువారం, ఆదివారం తిరుపతి నుండి విశాఖపట్నం వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు నెం: 08509 తిరుపతిలో ఉదయ. 9:50 గంటలకు బయలుదేరి, గుంతకల్లు మీదుగా సాయంత్రం 6:40 గంటలకు నంద్యాల చేరుకుని, మార్కాపురం, గుంటూరు, విజయవాడ మీదుగా మరుసటి రోజు ఉదయం 6:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుందని. రైలు నెం: 08510 ప్రతి సోమవారం, శుక్రవారం రాత్రి 7:40 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి, ప్రతి మంగళ వారం, శనివారం ఉదయం 7:25 గంటలకు నంద్యాల చేరుకుని, గుంతకల్లు మీదుగా సాయంత్రం 6:45 గంటలకు తిరుపతికి చేరుకుంటుంది. .ఈ రైలు ట్రైన్ అన్ డిమాండ్ తో 22 సర్వీసులు నవంబర్ నెల వరకు ఇటు తిరుపతి, విశాఖపట్నంకు నంద్యాల జిల్లా వాసులు, రైలు ప్రయాణికులు ఈ రైలును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## తెలుగు జాతి చరిత్రలో సెప్టెంబర్ 9 చీకటి రోజు

**-అక్రమ నిర్బంధాన్ని జయించి.. నిజం గెలిచింది**
**-దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**



**దర్శి సెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం**

ప్రజాసేవకు అంకితమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని అక్రమ కేసులతో అరెస్టు చేసి 53 రోజులపాటు నిర్బంధించడం నాటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. సెప్టెంబర్ 9 తెలుగు జాతి చరిత్రలో ఎన్నటికీ మర్చిపోలేని చీకటి రోజుగా మిగిలిపోయిందని పేర్కొన్నారు. చంద్రబాబుని అక్రమ కేసులో నిర్బంధించిన రోజు ఇదేనని గుర్తుచేస్తూ దర్శి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో 53 కొవ్వొత్తుల వెలిగించి నిజం గెలిచింది అని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ సంఘీభావాన్ని తెలియజేసినారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ... ఆయన అరెస్టు అనంతరం 53 రోజులపాటు రాష్ట్రంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు స్వచ్ఛందంగా 'నిజం గెలవాలి' అంటూ చంద్రబాబుకు మద్దతుగా నిలిచారని అన్నారు. ప్రజల నుంచి లభించిన ఆ మద్దతు చంద్రబాబుపై ఉన్న అచంచల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్ని కుట్రలు, అవరోధాలు ఎదురైనా చంద్రబాబు నీతి, నిజాయితీ, ప్రజాసేవను ఎవరూ అణచివేయలేకపోయారని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. న్యాయస్థానాల్లో నిజం గెలిచి, అక్రమ కేసులు నిలవకపోవడం ద్వారా ధర్మం, న్యాయం చివరకు గెలుస్తాయనే విషయం మరోసారి రుజువైందని తెలిపారు. చంద్రబాబు నిర్బంధ సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు ఏకతాటిపైకి వచ్చి ఆయనకు మద్దతుగా నిలిచారని, 'నిజం గెలవాలి' అంటూ నిర్వహించిన కార్యక్రమాలు ప్రజల్లో ఆయనకు ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించాయని అన్నారు. అనంతరం చంద్రబాబు నిర్బంధం నుంచి విడుదల కావడం, న్యాయస్థానాల్లో కేసులకు ఎదురుదెబ్బ తగలడం నిజం గెలిచిన విజయంగా ఆమె అభివర్ణించారు. నాటి చీకటి రోజులను గుర్తు చేసుకుంటూ చంద్రబాబుకు అండగా నిలిచిన తెలుగుజాతి ప్రజలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రజల చైతన్యం, సంఘీభావం కీలక పాత్ర పోషించాయన్నారు. చంద్రబాబు తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పేర్కొన్నారు. ఆయన అందించిన సేవలు, రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషి తెలుగు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ టీడీపి అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ(చిన్న ), రామాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ మునగా శ్రీనివాసరావు, దేవతి మహానంద, విభిన్న ప్రతిభావంతుల టిడిపి నాయకులు సందు వెంకటరావు, పూసల ఓబయ్య, కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు, మహిళలు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
గురువారం 10 సెప్టెంబర్ 2026

# డప్పు, చర్మ కళాకారులకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలి

-40 ఏళ్లకే పెన్షన్.. రూ.10 వేల కనీస పెన్షన్ ఇవ్వాలి: కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్. జయరాజు, జి. అంజి



మంత్రాలయంసెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం

మంత్రాలయం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో డప్పు, చర్మ కళలను నమ్ముకుని జీవిస్తున్న దళిత కళాకారులకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్. జయరాజు, మండల కార్యదర్శి జి. అంజి డిమాండ్ చేశారు. కెవిపిఎస్ మండల నాయకులు జి. సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. తరతరాలుగా డప్పు, చర్మ కళలపై ఆధారపడి జీవిస్తున్న కళాకారులకు ప్రభుత్వం సామాజిక భద్రత కల్పించాలని కోరారు. స్వీయ ధ్రువీకరణ పత్రం ఆధారంగా పెన్షన్లు మంజూరు చేయాలని, దరఖాస్తు ప్రక్రియలోని నిబంధనలు, ఆటంకాలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. డప్పు కళాకారుల పెన్షన్ వయోపరిమితిని 40 సంవత్సరాలకు తగ్గించాలని, కనీస పెన్షన్ రూ.10 వేలు ఇవ్వాలని, ఆన్‌లైన్ దరఖాస్తు గడువును ఈ నెలాఖరు వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే డప్పు, చర్మ కళాకారులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ చెట్నహళ్లి నాయకుడు రాజు, రైతు సంఘం నాయకులు ఎస్. వీరేష్, దావీదు, శాంతిరాజు, సి. నాగరాజు, ఎలీషా, దానియేలు, బూదురు రాజు తదితరులు పాల్గొన్నారు.

## 12 నదుల సందర్శనకు సైకిల్ యాత్ర.. మంత్రాలయంలో యాత్రికుడికి ఘన సన్మానం

-సర్పంచ్ తెల్ల బండ్ల భీమయ్య హోటల్ పరమేష్ స్వామి మల్లికార్జున శివకుమార్



మంత్రాలయంసెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం

మంత్రాలయం: రైతులకు సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ, జల, జంతు, జన సంరక్షణ కార్యక్రమంలో భాగంగా కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా సింధనూరుకు చెందిన విజయ్ గోపాల్ కృష్ణ చేపట్టిన సైకిల్ యాత్ర బుధవారం మంత్రాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, మాజీ ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, మల్లికార్జున, శివకుమార్, బాలరాజు తదితరులు విజయ్ గోపాల్ కృష్ణను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విజయ్ గోపాల్ కృష్ణ మాట్లాడుతూ రైతులకు అనుకూలంగా సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ మొత్తం 12 నదులను సందర్శించే లక్ష్యంతో సైకిల్ యాత్రను చేపట్టినట్లు తెలిపారు. లక్ష కిలోమీటర్ల సైకిల్ యాత్ర లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని, ఇప్పటి వరకు సుమారు 95 వేల కిలోమీటర్ల ప్రయాణం పూర్తి చేసి 11 నదులను సందర్శించినట్లు వివరించారు. ప్రస్తుతం కొనసాగుతున్న యాత్ర గోదావరి ప్రాంతం మీదుగా బ్రహ్మపుత్ర నది వరకు సాగు తుందని ఆయన తెలిపారు. జల వనరులు, జంతువులు, ప్రజల సంరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు ప్రకృతి పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే తన యాత్ర ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, అభిమానులు పాల్గొని విజయ్ గోపాల్ కృష్ణకు అభినందనలు తెలిపారు.

## మట్టి గణపతి విగ్రహాలనే పూజిద్దాం-కలెక్టర్ నాగరాణి

భీమవరంసెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం;



వినాయక చవితి వేడుకల్లో మట్టి వినాయక ప్రతిమలతో చేసిన విగ్రహా లను పూజిద్దామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శ్రీ విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పోస్టర్, మట్టి వినాయక విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా ఎస్పీ నయీం అస్మి, చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడు తూమట్టి వినాయకుడిని పూజించి పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని అన్నారు. పర్యావరణ హిత గణేశ్ విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మండపాల్లో, ఇండ్లల్లోనూ పర్యావరణ హిత వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ, చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నిజం గెలిచింది- నీతి నిలిచింది







-చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు.
- కుట్రపూరితంగా 53 రోజుల నిర్బంధం.
-నాటి చీకటి రోజుకు నిరసనగా
-53 కొవ్వొత్తులు వెలిగించిన మంత్రి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల సెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం

ఐదు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో నిస్వార్థ సేవకు మారుపేరుగా నిలిచిన ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై గత వైసీపీ పాలకులు బనాయించిన అక్రమ కేసుల కుట్ర వీగిపోయిందని, అంతిమంగా 'నిజం గెలిచి, నీతి నిలిచింది' అని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా, ఆనాడు ఆయనను నిర్బంధించిన నంద్యాలలోని ఆర్కే ఫంక్షన్ హాల్ వద్ద బుధవారం భారీ బహిరంగ సభను నిర్వహించి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లు 53 కొవ్వొత్తులు వెలిగించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లు మాట్లాడుతూ సరిగ్గా మూడేళ్ల క్రితం (9 సెప్టెంబర్ 2023) వేళ రాజకీయ దురుద్దేశంతో, కక్షపూరితంగా జగన్ ప్రభుత్వం చంద్రబాబు ని నంద్యాలలో అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో నిర్బంధించిందని గుర్తుచేశారు. ఎలాంటి తప్పు చేయని చంద్రబాబు ప్రజల ఆశీస్సులు, న్యాయ స్థానాల తీర్పులతో కడిగిన ఆణిముత్యంలా తప్పుడు కేసుల నుంచి బయటకు వచ్చారని అన్నారు. ప్రజాబలమే తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు కి శ్రీరామరక్ష అని, నాడు చీకటి రోజును సృష్టించిన వారికి ప్రజలే ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. నాటి అక్రమ అరెస్టు, 53 రోజుల నిర్బంధానికి నిరసనగా 53 కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజా సేవకే అంకితమైన చంద్రబాబు నాయుడు కి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది తెలుగు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 'నిజం గెలిచింది' నినాదంతో ప్రజలు, కార్యకర్తలు కొవ్వొత్తులు వెలిగించి సీఎం చంద్రబాబు కి సంఘీభావం ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, సెంట్రల్ ఫుడ్ కార్పొ రేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, డాక్టర్ బాబాన్ , చాబోలు ఇలియాస్ , మునియార్ ఖలీల్ , జిల్లెల్ల శ్రీరాములు, జైనాబి, మిద్దె ఉసేని , ఉప్పరి సురేష్, చలం బాబు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జర్నలిస్టుల అరెస్టు అక్రమం, అన్యాయం







-మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా తీవ్ర ఆగ్రహం

నంద్యాల సెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం

ఐ టీవీ న్యూస్ జర్నలిస్టులు నాగచంద్రుడు, సురేష్‌లను అర్ధరాత్రి వేళ అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడాన్ని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా తీవ్రంగా ఖండించారు. బాధిత జర్నలిస్టుల కుటుంబాలను పరామర్శించి, వైఎస్సార్‌సీపీ తరఫున పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నేతల అప్రజాస్వామిక చర్యలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాజకీయ ఒత్తిళ్లతో అర్ధరాత్రి దాడులు... ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభమైన జర్నలిస్ట్ లపై రాజకీయ నాయకుల ఒత్తిడితో పోలీసులు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఇళ్ల తలుపులు బద్దలు కొట్టే విధంగా భయాందోళనలు సృష్టించి అరెస్టు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. అరెస్టు చేయడానికి జర్నలిస్టులేమైనా ఉగ్రవాదులా?, దేశద్రోహులా? అని ప్రశ్నించారు. మంత్రి ఫరూక్ తనయులపై ఐ టీవీలో వచ్చిన 'లోగుట్టు' కథనంలో ఉన్న విషయాలు నిజాలు కావా? అని ప్రశ్నించారు. అధికారిక సమావేశాల్లో మంత్రి కుమారులు పాల్గొంటున్నారనడానికి ఆధారాలు ఉన్నాయని, ప్రజాప్రతినిధులపై వార్తలు రాయడం జర్నలిస్టుల బాధ్యత అని స్పష్టం చేశారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలే తప్ప, కిడ్నాప్ చేసినట్లు ఎత్తుకెళ్లడం సరికాదన్నారు. ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్న కూటమి ప్రభుత్వం.. కూటమి పాలనలో ప్రశ్నించే ప్రతి ఒక్క గొంతును నొక్కి పెట్టడం సరికాదన్నారు విమర్శించారు. వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్తలను, విలేకరులను వరుసగా వేధిస్తున్నారని.. ఆళ్లగడ్డలో రమణ, నంద్యాలలో జాకీర్ వంటి జర్నలిస్టులపై గతంలో జరిగిన దాడులను ఈ సందర్భంగా గుర్తుచేశారు. పోలీసులు స్వతంత్రంగా వ్యవహరించకుండా ప్రభుత్వ తొత్తులుగా మారి పావులుగా ఉపయోగపడటం సిగ్గుచేటన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో చూపని దూకుడును, జర్నలిస్టులను వేధించడంలో చూపడం దారుణమని, పోలీసు వ్యవస్థ తమ స్వతంత్రతను కోల్పోవడం శోచనీయమని పేర్కొన్నారు. జర్నలిస్టులపై వేధింపులు ఆపి, వెంటనే వారిపై మోపిన అక్రమ కేసులను ఉపసంహ రించుకోవాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలోనే ప్రజలే ఈ అరాచక పాలనకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# డాక్టర్ బి.ఆర్అంబేడ్కర్ పై వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేయాలి

- ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామాంజి నాయక్‌కు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు నాయకుల వినతి.

ఆత్మకూరు, సెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌పై అనుచిత,అసభ్యకర వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుని అతడిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్,మాల మహానాడు మురహరి మల్లయ్య, శీలం శేషు, సగినేల రవికుమార్, చెన్నకేశవులు, రమేష్, బలరాం,రవి, వనమాల పుల్లయ్య లు మరియు వివిధ దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ఆత్మకూరు డిఎస్పి ఆర్.రామాంజి నాయక్‌ను కలిసి వినతిపత్రం (మెమోరండం) అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కోట్లాది మంది అభిమానించే మహానాయకుడు అంబేడ్కర్‌ను అవమానించేలా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయడం తీవ్ర ఖండనీయమన్నారు. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, దళితుల భావోద్వేగాలను దెబ్బతీస్తున్న హమారా ప్రసాద్‌పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు ఇతర కఠినమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని కోరారు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.వినతిపత్రం స్వీకరించిన



డిఎస్పి రామాంజి నాయక్ స్పందిస్తూ.. ఘటనపై పూర్తి వివరాలు సేకరించి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత, ప్రజా సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి-జేపీసీ నాయకులు






ఆత్మకూరు సెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ పై వెంటనే కేసు నమోదు చేసి, తక్షణమే అరెస్టు చేయాలని మాల మహానాడు, రాష్ట్ర సీనియర్ నాయకులు మురహారి, మల్లయ్య,పెరుమాల చెన్నకేశవులు, శీలం శేషు, ఆత్మకూరు మాల మహానాడు తాలూకా కమిటీ ఉపాధ్యక్షుడు, సగినేల రవికుమార్, నందికొట్కూరు నియోజకవర్గ తాలూకా అధ్యక్షుడు దుద్యాల రమేష్ ఎమ్మార్పీఎస్, మండల అధ్యక్షుడు, ఓనమాల పుల్లయ్య, అంబేద్కర్ విగ్రహ కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామంజి నాయక్ కు జేఏసీ దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావే శంలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ. దేశానికి దిశా నిర్దేశం చేసిన మహానాయకుడు బి.ఆర్. అంబేద్కర్ ను ఉద్దేశించి హమారా ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయమన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తాయని, ఇతనిపై పిడి యాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, పోలీస్ శాఖ వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు, నాయకులు గొడుగు రవి కుమార్, కొక్కెరంచ బలరాం, ఎమ్మార్పీ ఎస్, జేఏసీ నాయకులు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# అక్రమ అరెస్టులకు బెదిరేది లేదు - నిజమే గెలిచింది, ప్రజాస్వామ్యమే గెలిచింది

-ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురంసెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం

అమలాపురం పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి జైలులో నిర్బంధించిన నాటి చీకటి రోజును గుర్తు చేసుకుంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అమలాపురం శాసనసభ్యులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గెలిచింది. ప్రజాస్వామ్యం గెలిచింది... ఆంధ్రప్రదేశ్ గెలుస్తోంది" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ, ఐదు శతాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నేత చంద్రబాబు నాయుడుని నంద్యాలలో అక్ర మంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంపై జరిగిన దారుణమైన దాడిగా పేర్కొన్నారు. 53 రోజుల పాటు జైలులో పెట్టి వేధించినా, నాటి అణచివేత కుట్రను తట్టుకుని నిలబడిన చంద్రబాబు కి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరూ ఏకమై అండగా నిలిచారని తెలిపారు. అంతిమంగా న్యాయస్థానాలు ఆయన నిర్దోషిత్వాన్ని గుర్తించి విముక్తి కల్పించాయని, అన్యాయంపై నిజం గెలిచిందని అన్నారు. నాటి అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పే 2024 కూటమి విజయానికి ప్రధాన పునాదిగా నిలిచిందని స్పష్టం చేశారు.ఆ క్లిష్ట సమయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నారా లోకేష్ సొంత సోదరుడిలా అండగా నిలిచారని ఆనందరావు గుర్తుచేశారు. నాటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన దారుణాలను ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని, అమరావతి రాజధాని నిర్మాణం పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలంటే చంద్రబాబు , ఎన్డీయే కూటమి అధికారంలో ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడు తున్నారని అన్నారు. ఆ సమ యంలో "బాబుతో నేను" కార్యక్రమంలో భాగంగా అమలాపురం నియోజకవర్గంలో 53 రోజుల పాటు నిర్వహించిన నిరసన దీక్షల్లో నాతో పాటు పాల్గొని, చంద్రబాబు నాయుడు కితెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన అమలాపురం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ కుటుంబ సభ్యులు ప్రజలందరికీ ఎమ్మెల్యే ఆనందరావు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఆ క్లిష్ట సమయంలో అందరూ చూపించిన ధైర్యం, నిబద్ధత, పోరాట స్ఫూర్తి ఎప్పటికీ మరువలేనివని, మనమంతా కలిసి సాగించిన ఆ పోరాటం వృథా కాలేదని, చివరికి నిజమే గెలిచిందని అన్నారు. నాడు ఎదుర్కొన్న ఆ చీకటి రోజులు మళ్లీ ఎప్పటికీ రాకూ డదని కోరుకుంటూ, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్ర ప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే దిశగా మనమంతా మరింత పట్టుదలతో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,



# విద్యార్థిపై దాడి చేసిన ఉపాధ్యాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలి

-నోటీసులతో కాలయాపన చేయకుండా చర్యలు తీసుకోవాలి: విద్యార్థి సంఘాల డిమాండ్

మంత్రాలయం సెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం

కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం మురవాణి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థిపై విచక్షణార హితంగా దాడి చేశారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న హిందీ ఉపాధ్యాయుడు నాయక్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆర్‌పీఎస్ఎఫ్, పీఆర్ఎస్‌వైఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యార్థి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది, పీఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కన్వీనర్ రఘునాథ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే వారిపై దాడులకు పాల్పడటం బాధాకరమన్నారు. విద్యార్థులను శారీరకంగా శిక్షించడాన్ని చట్టం అనుమతి ంచదని, విద్యార్థుల భద్రత, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సదరు ఉపాధ్యాయుడిపై గతంలో కూడా పలువురు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేశారనే ఆరోపణలు ఉన్నాయని వారు తెలిపారు. ఈ విషయంపై విద్యార్థి సంఘాల తరఫున జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా, ఉపాధ్యాయుడికి నోటీసులు జారీ చేశారని పేర్కొ న్నారు. నోటీసులతో కాలయాపన చేయకుండా విద్యార్థిపై దాడి చేసిన ఉపాధ్యాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉదయ్, రమేష్, రాజు, బాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయక చవితి ప్రశాంతంగా జరుపుకోవాలి: మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్

-వినాయక ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి..

డీజేలకు అనుమతి లేదు

మంత్రాలయంసెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం

మాధవరం: రాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయనున్న మండలి నిర్వాహకులు, గ్రామ పెద్దలతో మాధవరం ఎస్ఐ వై. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ వినాయక చవితిని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, శాంతి యుత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. విగ్రహాలు, మండపాల ఏర్పాటుకు సంబంధిత శాఖల నుంచి ముందస్తు అనుమతులు పొందాలని, ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ వైరింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అగ్ని ప్రమా దాల నివారణకు ఇసుక బస్తాలు, నీటిని అందు బాటులో ఉంచుకోవాలని సూచించారు. భద్రత కోసం మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకో వాలని తెలిపారు. శబ్ద పరికరాలను ప్రభుత్వ నిబంధ నలకు అనుగుణంగా నిర్ణీత సమయాల్లో మాత్రమే వినియోగించాలని, ఇతర మతాలు, వర్గాల మనోభా వాలను కించపరిచే పాటలు, పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయరాదన్నారు. మండపాల వద్ద మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్ప డటం, డాన్సులు చేయడం వంటి వాటికి తావివ్వ రాదని స్పష్టం చేశారు. వినాయక మండలి సభ్యులు, వాలంటీర్లు క్రమశిక్షణ పాటిస్తూ మహిళలు, చిన్నారులు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలని సూచించారు. నిమజ్జనం సమయంలో పోలీసులు సూచించిన మార్గాలు, సమ యాలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించా లని, ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్‌కు అంతరా యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వినాయక చవితి సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదని ఎస్ఐ విజయ్ కుమార్ స్పష్టం చేశారు.



## ఆదివాసీలపై వరుస దాడులు ఆందోళనకరం

-రిటైర్డ్ డీఎస్పీ దేవరకొండ ప్రసాద్

-అడ్వకేట్ దేవరకొండ (RK) రామకృష్ణ




మంగళగిరి, సెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం

రాష్ట్రంలో ఆదివాసీలు, గిరిజనులపై వరుసగా జరుగుతున్న దాడులు, అక్రమాలు ఆందోళనకరంగా మారాయని రిటైర్డ్ డీఎస్పీ దేవరకొండ ప్రసాద్ అన్నారు.బుధవారం మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చీరాల, చెరుకుపల్లి ఘటనలు గిరిజనుల భద్రతపై తీవ్ర ఆందోళన కలిగిస్తు న్నాయని పేర్కొన్నారు. వృద్ధ గిరిజన మహిళలపై దారుణంగా వ్యవహరించిన ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గిరిజనుల పట్ల పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. పేదలు, గిరిజనులు, బీసీ, ఎస్సీ, మైనార్టీ వర్గాలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, గిరిజనులపై దాడులకు అడ్డుకట్ట వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరారు....ప్రముఖ న్యాయవాది ఆర్కే దేవరకొండ మాట్లాడుతూ గిరిజన వృద్ధురాలు జమలమ్మ పట్ల పోలీసులు అనుచితంగా, దురుసుగా ప్రవర్తించారంటూ ప్రముఖ న్యాయవాది దేవరకొండ ఆర్కే ఆగ్రహం వ్యక్తం చేశారు. సోదాల పేరుతో వృద్ధురాలి ఇంటి తలుపులు బూటుకాలితో తన్నడం సమంజసం కాదన్నారు. మహిళల పట్ల సోదాల సమయంలో చట్టపరమైన నిబంధనలు, మర్యాద పాటించాలని సూచించారు.ఘటనపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టి, అందుబాటులో ఉన్న ఆధారాలను సేకరించాలని డిమాండ్ చేశారు.బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ముఖ్యమంత్రి, హోంమంత్రి జోక్యం చేసుకుని బాధితురాలికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ వైసిపి ఎస్టి సెల్ అధ్యక్షుడు మేడా చైతన్య, మంగళగిరి మండల వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడి దుర్గ నాయక్, ప్రధాన కార్యదర్శి ఉయ్యాల చిన్న తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్ట్

-చీకటి రోజుకు మూడేళ్ళు పూర్తి...

-గొడ్డలి పార్టీ రాజకీయ కక్ష సాధింపుల కోసమే అరెస్టులు....

-రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలు కలిసికట్టుగా పని చేద్దాం ..

-రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు, కార్పొరేషన్ చైర్మన్ త్రిమూర్తులు....




భీమవరం సెప్టెంబర్ 9 వార్త సాక్ష్యం;

గొడ్డలి పార్టీ రాజకీయ కక్ష సాధింపుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుని అక్రమ కేసులో నిర్బంధించి అరెస్ట్ చేసి సరిగ్గా నేటికి మూడేళ్లు పూర్తి అయ్యిందని, చీకటి రోజుకు మూడేళ్ళు అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు అన్నారు. భీమవరం టీడీపీ కార్యాలయంలో టీడీపీ నియోజక వర్గ ఇన్ ఛార్జ్ తోట సీతారామలక్ష్మి ఆదేశాల మేరకు బుధవారం టిడిపి పట్టణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ మూడేళ్ల క్రితం చంద్రబాబును అక్రమంగా నిర్బంధి ంచారని, 53 రోజుల పాటు నిజం గెలవాలంటూ చంద్రబాబ్నకు మద్దతుగా నిలిచారన్నారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ పామర్తి వెంకట్రరామయ్య, రాష్ట్ర సీనియర్ నాయకులు వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2023 సెప్టెంబర్ 9న చంద్రబాబు నాయుడిని స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ చేశారని, నేటికి మూడేళ్లు పూర్తయిందని, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే చంద్రబాబును అక్రమంగా నిర్బంధించారని అన్నారు. టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని, భీమవరం ఎన్నికల్లో అఖండ విజయం సాధించే విధంగా ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలన్నారు. ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ప్రజల్లోకి పథకాల వివరాలను తీసుకుని వెళ్ళాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ యలమంచిలి శ్రీనివాస్, మాదాసు కనకదుర్గ, జోగేశ్వరి, ఎండి నౌషాద్, ఎండి షాబు, విజ్జురోతి రాఘవులు, పడమటి సోమేశ్వరరావు, కొండ్రు శ్రీనివాస్, చెరుకు తిరుపతిరావు, ఎండి ఫిరోజ్, మిర్తిపాటి గున్నేశ్వరరావు, మహంతి గణపతి, కొప్పర్తి నాగబాబు, నసీమా బేగం, హైమవతి, చింతాడ శ్రీనివాస్, విజ్జురోతి త్రిమూర్తులు, ఎన్ గంగాధర్ తిలక్, గూడూరు సుబ్బారావు, గూడూరు శ్రీను, ద్వారపూడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఉద్యోగులకు ఉబర్ కొత్త నిబంధన.. మారిన వర్క్ ఫ్రమ్ హోమ్ రూల్స్




ప్రముఖ రైడ్-షేరింగ్ దిగ్గజం 'ఉబర్', తన కార్పొరేట్ ఉద్యోగులకు 'వర్క్ ఫ్రమ్ హోమ్' నిబంధనలను మరింత కఠినతరం చేసింది. ఇకపై ఉద్యోగులు వారానికి కనీసం మూడు రోజులు పాటు కార్యాలయం నుంచే విధులు నిర్వహించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు కంపెనీ సీఈఓ దారా ఖోస్రోషాహి ఉద్యోగులకు ఈ-మెయిల్ ద్వారా అధికారిక సమాచారం అందించారు. ప్రస్తుతం రిమోట్‌గా పని చేస్తున్న వారు సైతం తమ బృందాలతో కలిసి పనిచేసేందుకు వీలుగా, కార్యాలయాలు ఉన్న ప్రాంతాలకు మారాలని ఆయన సూచించారు. మొత్తం ఉద్యోగుల్లో కేవలం ఒక శాతం మందికి మాత్రమే పూర్తిస్థాయిలో రిమోట్ వర్క్ చేసేందుకు అనుమతి ఉంటుందని కంపెనీ స్పష్టం చేసింది. మేనేజర్లు, వారి బృందాలు ఒకే చోట ఉండి పని చేయాలనేదే తమ ప్రధాన ఉద్దేశమని, ఇందుకోసం న్యూయార్క్, శాన్ ఫ్రాన్సిస్కో నగరాల్లో ప్రత్యేక హబ్‌లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఇటీవల ఊబర్ తన ప్రపంచవ్యాప్త సిబ్బందిలో సుమారు 10 శాతం మందిని, అంటే దాదాపు 3,300 మంది కార్పొరేట్ ఉద్యోగులను తొలగించిన విషయం విదితమే. భారీగా ఉద్యోగాల కోత విధించిన అనంతరం కంపెనీ ఈ కీలక నిర్ణయం తీసుకోవడం గమనార్హం. అనవసరమైన మేనేజ్‌మెంట్ విభాగాలను తగ్గించడంతో పాటు పెట్టుబడులు సమీక్షలో భాగంగానే ఈ మార్పులు చేపడుతున్నట్లు కంపెనీ తెలిపింది. అయితే, ఈ నూతన నిబంధనలు కేవలం కార్పొరేట్ ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తాయని, డ్రైవర్లు లేదా ఇతర ఆపరేషనల్ సిబ్బందిపై వీటి ప్రభావం ఉండదని ఊబర్ స్పష్టం చేసింది.

## జావా 42 అల్ స్టార్స్ ఎడిషన్ విడుదల.. ధర ఎంతంటే?

పండగ సీజన్ డిమాండ్‌ను అందిపుచ్చుకునేందుకు క్లాసిక్ లెజెండ్స్ కొత్త జావా 42 అల్ స్టార్స్ ఎడిషన్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చింది. దీని ప్రారంభ ధర రూ.1.85 లక్షలు (ఎక్స్-షోరూమ్). సాధారణ జావా 42 మోడళ్లతో పోలిస్తే అల్ స్టార్స్ ఎడిషన్‌పై రూ.10,000 అదనంగా వసూలు చేస్తున్నారు. అయితే ఇంజిన్, ఇతర భాగాల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. జావా 42 అల్ స్టార్స్‌లో ప్రధానంగా డిజైన్ మార్పులు చేశారు. కొత్త గ్రాఫిక్స్, స్టార్ థీమ్ డీటెయిలింగ్, ప్రత్యేకమైన అల్ స్టార్స్ బ్యాడ్జింగ్ ఇందులో ఉన్నాయి. ఈ వారం ప్రారంభంలో ఆనంద్ మహీంద్రా గ్లోబల్ చెస్ లీగ్ 2026 సందర్భంగా జావా 42 బాబర్ అల్ స్టార్స్‌ను ఆవిష్కరించారు. దీని ధర రూ.2.09 లక్షలు (ఎక్స్-షోరూమ్) జావా 42లో 294.72 సీసీ సింగిల్ సిలిండర్, లిక్విడ్ కూల్డ్ డీఓహెచ్‌సీ ఇంజిన్ ఉంటుంది. ఇది 27.1 హెచ్‌పీ శక్తి, 26.3 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఆరు గేర్ల గేర్‌బాక్స్‌తో ఇంజిన్‌ను జత చేశారు. ముందు 280 మి.మీ., వెనుక 240 మి.మీ. డిస్క్ బ్రేకులు ఉన్నాయి. డ్యూయల్ ఛానల్ ఏబీఎస్ కూడా అందించారు. బైక్ వీల్‌బేస్ 1,369 మి.మీ. కాగా.. సీటు ఎత్తు 795 మి.మీ.



## ఐఫోన్ ఆర్డర్ చేస్తే చైనా ఫోన్
## ఫ్లిప్‌కార్ట్‌కు భారీ జరిమానా విధించిన కమిషన్

ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌కు వినియోగదారుల కమిషన్ గట్టి షాకిచ్చింది. ఐఫోన్ 14 ప్రో ఆర్డర్ చేసిన వినియోగదారుడికి నకిలీ చైనా ఫోన్ పంపిన ఘటనలో, సదరు మొత్తాన్ని వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఆదేశించింది. ఫ్లిప్‌కార్ట్ అనుచిత వ్యాపార ధోరణులను అవలంబిస్తోందని, సేవల్లో తీవ్ర లోపాలు ఉన్నాయని కమిషన్ తన తీర్పులో పేర్కొంది. వివరాల్లోకి వెళితే, అనూప్‌షహర్‌కు చెందిన ఓం ప్రకాశ్ సింగ్ అనే వ్యక్తి 2023 మే 29న ఫ్లిప్‌కార్ట్‌లో రూ.1,43,335 క్రెడిట్ కార్డు ద్వారా చెల్లించి ఐఫోన్ 14 ప్రోను ఆర్డర్ చేశారు. న్యూఢిల్లీలోని ఆర్.కె.పురం చిరునామాకు ఆ పార్శిల్ డెలివరీ అయింది. అయితే, డెలివరీ ఏజెంట్ సమక్షంలోనే ప్యాకేజీని తెరిచి వీడియో తీయగా, లోపల నకిలీ ఆపిల్ లోగోతో ఉన్న ఆకుపచ్చ రంగు చైనా స్మార్ట్‌ఫోన్ చూసి ఆయన ఆశ్చర్యానికి గురయ్యారు. అసలు ఐఫోన్‌లో మూడు కెమెరాలు ఉండగా, సదరు నకిలీ ఫోన్‌లో కేవలం రెండే కెమెరాలు ఉన్నాయి. ఈ ఘటనపై వెంటనే ఫ్లిప్‌కార్ట్ కస్టమర్ కేర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లభించలేదు. వినియోగదారుడు సమర్పించిన 'రిటర్న్ రిక్వెస్ట్'ను విక్రేత తిరస్కరించారు. తగిన విచారణ జరపకుండానే ఉత్పత్తి పాడైపోయిందని కంపెనీ ప్రతినిధి తేల్చి చెప్పడంతో, బాధితుడికి రిఫండ్ లేదా రీప్లేస్‌మెంట్ అందలేదు. దీంతో నిరాశకు గురైన బాధితుడు 2023 ఆగస్టు 3న బులంద్‌షహర్ జిల్లా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ కేసును విచారించిన కమిషన్, తాము కేవలం మధ్యవర్తిత్వం మాత్రమే వహిస్తామన్న ఫ్లిప్‌కార్ట్ వాదనను తోసిపుచ్చింది. వినియోగదారుడి నుంచి ఫోన్‌ను వెనక్కి తీసుకుని, రూ.1,43,335 పూర్తి మొత్తాన్ని 7 శాతం వార్షిక వడ్డీతో కలిపి చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసింది. వీటితో పాటు వినియోగదారుడికి కలిగిన మానసిక వేదనకు రూ.20,000, న్యాయపోరాట ఖర్చుల కింద మరో రూ.10,000 కలిపి మొత్తం రూ.30,000 అదనపు పరిహారంగా చెల్లించాలని తీర్పునిచ్చింది. ఈ ఆదేశాలను 45 రోజుల్లోగా అమలు చేయాలని, ఒకవేళ విఫలమైతే బకాయి మొత్తంపై 8 శాతం వడ్డీ వర్తిస్తుందని కమిషన్ స్పష్టం చేసింది.




## అరంగేట్రంలోనే ప్రపంచ రికార్డు! దక్షిణాఫ్రికా బ్యాటర్ అద్భుత శతకం

దక్షిణాఫ్రికా యువ ఓపెనర్ జోర్డాన్ హెర్మన్ (24) తన అరంగేట్ర వన్డేలోనే అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. నమీబియాతో బుధవారం జరిగిన మ్యాచ్‌తో అంతర్జాతీయ వన్డేల్లోకి అడుగుపెట్టిన హెర్మన్, ఏకంగా 150 పరుగులు సాధించి ప్రపంచ రికార్డును సమం చేశాడు. తద్వారా వన్డే అరంగేట్రంలోనే అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. తమ దేశానికే చెందిన మాథ్యూ బ్రిట్జ్కే రికార్డును సమం చేశాడు. బ్రీట్జ్కే గత ఏడాది ముక్కోణపు సిరీస్‌లో లాహోర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన వన్డేలో 148 బంతుల్లో 150 పరుకులు చేయడం ద్వారా వన్డే ఆరంగేట్రంలో అత్యధిక స్కోర్ చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఇప్పుడు జోర్డాన్ దీనిని సమం చేశాడు. తాజా మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన హెర్మన్, అరంగేట్ర మ్యాచ్ అనే ఒత్తిడి ఏమాత్రం లేకుండా దూకుడుగా ఆడాడు. కేవలం 126 బంతుల్లో 17 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 150 పరుగులు సాధించాడు. ఈ క్రమంలో టోనీ డి జోర్జి (72)తో కలిసి రెండో వికెట్‌కు 190 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. తొలుత 61 బంతుల్లో అర్ధ శతకాన్ని పూర్తి చేసుకున్న హెర్మన్, ఆ తర్వాత మరింత వేగంగా ఆడి 93 బంతుల్లోనే శతకాన్ని అందుకున్నాడు. గతేడాది న్యూజిలాండ్‌తో జరిగిన ట్రై-సిరీస్‌లో దక్షిణాఫ్రికాకే చెందిన మరో ఆటగాడు మాథ్యూ బ్రీట్జ్కే తన అరంగేట్ర వన్డేలో 150 పరుగులు చేసి ఈ రికార్డును నెలకొల్పాడు. ఇప్పుడు హెర్మన్ కూడా అదే స్కోరు సాధించి తన దేశీయ ఆటగాడి రికార్డు సరసన నిలవడం విశేషం.



## న్యూజిలాండ్‌లో టీమిండియా క్రేజ్.. హాట్ కేకుల్లా అమ్ముడవుతున్న టికెట్లు!

న్యూజిలాండ్‌లో భారత క్రికెట్ జట్టు పర్యటనకు ముందే అభిమానుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. ఆరేళ్ల విరామం తర్వాత టీమిండియా అక్కడ పర్యటిస్తుండటంతో టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. ఈ అంతర్జాతీయ హోమ్ సమ్మర్ సీజన్ కోసం ఇప్పటికే 50,000కు పైగా టికెట్లు అమ్ముడయ్యాయని న్యూజిలాండ్ క్రికెట్ అధికారికంగా ప్రకటించింది. దీంతో సిరీస్‌పై ఉన్న అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో స్పష్టమవుతోంది. భారత జట్టు అక్టోబర్ 22 నుంచి న్యూజిలాండ్‌లో పర్యటించనుంది. ఈ టూర్‌లో భాగంగా ఇరు జట్ల మధ్య ఐదు టీ20లు, ఐదు వన్డేలు, రెండు టెస్టు మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే, అభిమానుల నుంచి ముఖ్యంగా టీ20 మ్యాచ్‌లకు భారీ డిమాండ్ కనిపిస్తోంది. క్రైస్ట్‌చర్చ్‌లో జరగనున్న రెండో టీ20 మ్యాచ్‌కు సంబంధించి ఇప్పటికే 75 శాతం టికెట్లు అమ్ముడుపోయాయని న్యూజిలాండ్ క్రికెట్ తెలిపింది. టికెట్ల అమ్మకాలు ప్రారంభమైన కొద్దిరోజుల్లోనే ఈ స్థాయి స్పందన రావడం విశేషం. అభిమానుల తాకిడిని దృష్టిలో ఉంచుకుని ఈడెన్ పార్క్ స్టేడియంలో ఆరో అంతస్తు (సిక్స్ టైర్) సీటింగ్‌ను కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు న్యూజిలాండ్ క్రికెట్ ప్రకటించింది. అక్టోబర్ 30న జరిగే నాలుగో టీ20 మ్యాచ్ కోసం ఈ అదనపు సీట్లను కేటాయించారు. భారత్ 2019లో పర్యటించిన తర్వాత ఈడెన్ పార్క్‌లో ఈ స్థాయి సీటింగ్ తెరవడం ఇదే తొలిసారి. గతంలో 2015 ప్రపంచకప్, 2018లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్ సందర్భంగా మాత్రమే ఇలా అదనపు సీట్లను తెరిచారు. ఇటీవలే ముగిసిన 2026 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో భారత్, న్యూజిలాండ్ తలపడటంతో ఈ టూర్‌పై మరింత ఆసక్తి పెరిగింది. టికెట్ల అమ్మకాలపై న్యూజిలాండ్ క్రికెట్ హెడ్ ఆఫ్ మార్కెటింగ్ టిమ్ ఎల్లిస్ మాట్లాడుతూ.. "భారత్ పర్యటనపై నెలకొన్న ఉత్సాహానికి ఈ స్పందనే నిదర్శనం. ఏళ్ల తర్వాత ఈడెన్ పార్క్‌లో టాప్ లెవల్ సీటింగ్‌ను తెరవడం చాలా ఆనందంగా ఉంది. అభిమానులకు అద్భుతమైన అనుభూతిని అందించడానికి మ్యాచ్‌ల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు ప్లాన్ చేస్తున్నాం" అని వివరించారు. ఈ పర్యటనతోనే న్యూజిలాండ్ అంతర్జాతీయ హోమ్ సీజన్ ప్రారంభం కానుండగా, ఆ తర్వాత బంగ్లాదేశ్ మహిళల జట్టు అక్కడ పర్యటించనుంది.



# స్పోర్ట్స్

## ఒక్క పరుగుతో తిలక్ వర్మ శతకం మిస్.. కుప్పకూలిన సౌత్ జోన్.. ఈస్ట్ జోన్‌కు భారీ ఆధిక్యం



చెన్నై వేదికగా జరుగుతున్న దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో ఈస్ట్ జోన్ పట్టు బిగించింది. సౌత్ జోన్‌పై తొలి ఇన్నింగ్స్‌లో 372 పరుగుల భారీ ఆధిక్యం సాధించి టైటిల్ గెలుపునకు చేరువైంది. ఈస్ట్ జోన్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 708 పరుగులు చేయగా, అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సౌత్ జోన్ 336 పరుగులకే ఆలౌటైంది. దీంతో ఈ మ్యాచ్ డ్రాగా ముగిసినా, తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఆధారంగా ఈస్ట్ జోన్ విజేతగా నిలుస్తుంది. నాలుగో రోజు ఆటలో భాగంగా 242/6 ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్ కొనసాగించిన సౌత్ జోన్‌ను కెప్టెన్ తిలక్ వర్మ ఆదుకునే ప్రయత్నం చేశాడు. చామ మిలింద్ (43)తో కలిసి స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. అయితే, సెంచరీకి కేవలం ఒక్క పరుగు దూరంలో 99 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద తిలక్ వర్మ ఔటయ్యాడు. సౌత్ జోన్ కేవలం 18 పరుగుల వ్యవధిలోనే చివరి నాలుగు వికెట్లను కోల్పోయింది. అంతకుముందు తొలి రెండు రోజుల్లో ఈస్ట్ జోన్ కెప్టెన్ ఇషాన్ కిషన్ (270) అద్భుతమైన డబుల్ సెంచరీతో జట్టుకు భారీ స్కోరును అందించిన విషయం తెలిసిందే. అతని ఇన్నింగ్సే ఈస్ట్ జోన్‌ను ఇంతటి పటిష్ఠ స్థితిలో నిలబెట్టింది.

# ‘లస్ట్ స్టోరీస్ 3’ ట్రైలర్ వచ్చేసింది

# ఈసారి మరింత బోల్డ్‌గా.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?







ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బోల్డ్ అంథాలజీ సిరీస్ ‘లస్ట్ స్టోరీస్ 3’ అధికారిక ట్రైలర్‌ను విడుదల చేసింది. ఆధునిక కాలంలో ప్రేమ, కోరికలు, మానవ సంబంధాల్లోని సంక్లిష్టమైన భావోద్వేగాల చుట్టూ అల్లుకున్న ఈ కథలు గత భాగాల కన్నా మరింత బోల్డ్‌గా ఉండనున్నట్లు ట్రైలర్ చూస్తే స్పష్టమవుతోంది. ఈ సిరీస్ సెప్టెంబర్ 18 నుంచి హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లోనూ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ఆంథాలజీలో నలుగురు ప్రముఖ దర్శకులు నాలుగు విభిన్నమైన లఘు చిత్రాలను తెరకెక్కించారు. విక్రమాదిత్య మోత్వానే, కిరణ్ రావ్, శకున్ బాత్రా, విశాల్ భరద్వాజ్ వంటి దిగ్గజ దర్శకులు తమదైన శైలిలో ఒక్కో కథను రూపొందించారు. దీంతో ఈ సిరీస్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక, ఇందులో కొంకణా సేన్ శర్మ, రాధికా ఆప్టే, విజయ్ వర్మ, అభిషేక్ బెనర్జీ, అలీ ఫజల్, రాధికా మదన్, అదితి రావు హైదరి, సిద్ధార్థ్ వంటి ప్రముఖ నటీనటులు ప్రధాన పాత్రల్లో నటించారు. రియల్ లైఫ్ కపుల్ నటుడు సిద్ధార్థ్, అదితి రావు హైదరీ కొన్ని రొమాంటిక్ సీన్స్‌లో నటించారు. విభిన్నమైన కథనాలతో రాబోతున్న ఈ ఆంథాలజీ సిరీస్ ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

## ‘టాక్సిక్’ ఫలితంపై యశ్ స్పందన.. ఏమన్నారంటే?

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ నటించిన ‘టాక్సిక్’ చిత్ర ఫలితంపై ఆయన స్పందన ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. యశ్ సన్నిహితుడైన జైదేవ్ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, సినిమా విడుదల అనంతరం తాను యశ్‌తో రెండుసార్లు మాట్లాడానని వెల్లడించారు. ఆ సంభాషణలో యశ్ ఏమన్నారో జైదేవ్ వివరించారు. జైదేవ్‌తో యశ్ మాట్లాడుతూ, “సినిమా ఫలితం గురించి ఆందోళన చెందవద్దు. దాన్ని ప్రేక్షకుల నిర్ణయానికే వదిలేద్దాం. రాబోయే రోజుల్లో మనం చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి” అని పేర్కొన్నట్లు జైదేవ్ తెలిపారు. యశ్ ధైర్యంగా ఈ మాటలు చెప్పినప్పటికీ, ఆయన గొంతులో మాత్రం స్వల్ప నిరాశ కనిపించిందని జైదేవ్ అభిప్రాయపడ్డారు. సినిమా ఫలితంతో సంబంధం లేకుండా ప్రేక్షకుల తీర్పే అంతిమమని జైదేవ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం యశ్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో అభిమానుల మధ్య చర్చనీయాంశమయ్యాయి. తదుపరి ప్రాజెక్టులపై దృష్టి సారించాలన్న యశ్ నిర్ణయాన్ని అభిమానులు హర్షిస్తున్నారు.



## ‘సీన్’.. మరోసారి పవర్ ఫుల్ పోలీసాఫీసర్‌గా సూర్య




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, దర్శకుడు జితూ మాధవన్ కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రానికి సంబంధించిన కీలక అప్‌డేట్ వచ్చేసింది. బుధవారం ఈ సినిమా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి ‘సీన్’ అనే పేరును ఖరారు చేస్తూ, ఈ ఏడాది దీపావళి కానుకగా నవంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ టీజర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచుతోంది. “అతని నీచమైన స్వభావాన్ని దాచిపెట్టడానికి మీరంతా అతని ప్రతిభను ప్రదర్శిస్తున్నారు” అనే వాయిస్ ఓవర్‌తో టీజర్ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత పోలీస్ గెటప్‌లో సూర్య ఒక క్రైమ్ సీన్‌లోకి ఎంట్రీ ఇస్తాడు. “ఎవరు ఎవర్ని చంపారు?” అని ఆయన అడగ్గా, “అది కనుక్కోవడానికే కదా మీరు వచ్చింది” అని ఓ కానిస్టేబుల్ సమాధానమిస్తాడు. ఈ చిత్రంలో సూర్య ‘డీఎస్పీ ఇన్బరాజ్’ అనే పవర్‌ఫుల్ పోలీస్ పాత్రలో నటిస్తున్నారు. “సందేహితులు ఇన్బరాజ్ సార్‌ను చూస్తే చాలు, వింతగా ప్రవర్తించడం మొదలుపెడతారు” అని జైల్ వార్డెన్ చెప్పడం, “ఇన్బరాజ్ సార్ వస్తున్నారు, ఎవరూ బయటకు రావొద్దు” అని ఖైదీలను హెచ్చరించడం వంటి సన్నివేశాలు పాత్ర తీవ్రతను తెలియజేస్తున్నాయి. “నా ముఖం బాగా చూసుకో. నీకు, నిన్ను అరెస్ట్ చేసిన ఒకే ఒక్క పోలీస్‌ను నేనే కావచ్చు.. కానీ నాకు, నేను జైల్లో పెట్టిన 900 మంది నేరస్థుల్లో నువ్వొకడివి” అంటూ సూర్య చెప్పే డైలాగ్ హైలైట్‌గా నిలిచింది. ఈ సినిమా టైటిల్‌ను ప్రకటిస్తూ సూర్య తన ‘ఎక్స్’ ఖాతాలో, “అందరికీ నమస్కారం, ఇదిగో ‘సీన్’ నుంచి చిన్న గ్లింప్స్. నవంబర్ 6 నుంచి థియేటర్లలో. అని పోస్ట్ చేశారు. ఇప్పటివరకు ‘సూర్య 47’గా పిలవబడిన ఈ సినిమాను జఘరం స్టూడియోస్ నిర్మిస్తోంది. గత ఏడాది డిసెంబర్‌లో ఈ ప్రాజెక్ట్ పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఇందులో సూర్య సరసన నజ్రియా నజీమ్ హీరోయిన్‌గా నటిస్తుండగా, యువ నటుడు నస్లెన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. జాన్ విజయ్, ఆనందరాజ్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సుషిన్ శ్యామ్ సంగీతం అందిస్తుండగా, వినీత్ ఆగస్టియన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జితూ మాధవన్ – సూర్య కాంబినేషన్ ప్రకటన వచ్చినప్పటి నుంచి ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సూర్య గతంలో సింగం సిరీస్ సినిమాల్లో శక్తిమంతమైన పోలీస్ అధికారిగా కనిపించడం తెలిసిందే.

PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.